పద్మావతి చరణ
చారణ చక్రవర్తి

శ్రీ శివ శంకర శాస్త్రి

సాహితీ సమితి
నాంపల్లి - హైదరాబాద

0-12-0 ఓ. శి.

. విశ్వ జనీన గ్రంథావళి .

సంపాదకుడు : శ్రీ నోరి నరసింహ శాస్త్రి

పద్మావతీ చరణ
చారణ చక్రవర్తి

సాహితీ సమితి

రేపల్లె. తెనాలి. గుంటూరు.

రాజమహేంద్రవరము. పిఠాపురము.

మారేడుపల్లి-సికిందరాబాద.

నాంపల్లి-హైదరాబాద (దక్షిణ)

పద్మావతీ చరణ చారణ చక్రవర్తి

పద్య నాటిక

శ్రీ శివశంకర శాస్త్రి

సాహితీ సమితి
నాంపల్లి-హైదరాబాద

ద్వితీయ ముద్రణము 1946.

Meezan Printing Works
Hyderabad (Deccan)

అంకితము

భార్యాస్మృతికి

పాత్రలు

పద్మావతి

జయ దేవుడు

పరాశరుడు

లక్ష్మణ సేనుడు

మహేశ్వర భట్టు

వామదేవ దీక్షితులు

నీలకంఠ మఖి

ఉమా పతి

ధోయీ కవి

గోవర్ధనాచార్యులు

ప్రథమ రంగము

గౌడ నగరము:
జయదేవ భవనము

పద్మావతి

పయన మొనరింప నున్నారు ప్రాణనాథ,
గౌడ లక్ష్మణసేన భూకాంతు సభకు.
అవధరింపగ వలయు కృపార్ద్రమతిని-
ప్రార్థనము చేయనున్న దీ పాదదాసి.

జయదేవుడు

ఏల యింత జాలి హృదయేశ్వరీ, తెల్పు
మెన్నడే నిరాకరించినాడె
నేటివర కితండు నీవాంఛితంబును:
వెరగు దోప నిట్లు వేడ నేల?

పద్మావతి

ఏలనో కాని ప్రాణేశ, ఈదినాన
మానసాబ్జము దోలాయమాన మయ్యె.
వెరపునైతము కలుగు నా విన్నపమ్ము
సఫలతం గాంచ దను మహాసంశయమున.

పద్మావతీ........

జయదేవుడు

ప్రార్థనమ్మ మాని ప్రాణేశ్వరీ, నాకు
ఆజ్ఞ యిత్తువేని యచిరముగనె
అనుసరించువాడ నౌదలం దాలిచి!
శంక విడువదగదె యింకనైన?

పద్మావతి

వినగ నెల్లరు గీత గోవిందకృతిని
పాడుదురు మీరు నృపసభా భవనమందు.
కావ్యదోషము లున్న నిష్కరుణముగను
బయలు పెట్టరె పండితప్రవరు లపుడు?

జయదేవుడు

అష్టపదులు చాల అవధరించినవాడు
గోష్ఠిలోన నృపతి కుతుకమునను,
కావ్యపరిసమాప్తి కావుట యాలించి
ప్రభు వొసంగె నాజ్ఞ పఠనమునకు.

అధిపు దర్శనార్థ మరుదెంచి యున్నారు
దాక్షిణాత్య పండిత ప్రకాండు
లీ దినంబు, వార లేతెంతురు లక్ష్మణ
ప్రభుని వలకు కావ్యపఠనవేళ.

ప్రథమ రంగము

నిఖిల కళలయందు నిష్ణాతులై మహా
విబుధు లైనవారు విస్మయపడు
కావ్యబంధమందు గలుగు ప్రాశస్త్యంబు
విశద మగును. కవికి యశము నిలుచు.

అవగుణంబు లున్న నాస్థానకవి కృత
గ్రంధమందు ధరణీ కాంతునకును
కీర్తి తరుగు ననుచు గీతగోవిందమ్ము
తరచి చూచినాను తాల్మితోడ.

అంతె కాక శ్రీమదాచార్య గోవర్థ
నార్య సమ్ముఖమ్మునందు కృతిని.
ఆదినుండి శ్రద్ధ నాలింపగా ఉమా
పతియు, శరణకవియు- పాడినాను.

దోషరహిత మనియె ధోయీ కవీంద్రాది
సమితి యెల్ల, నాకు శాంతి యొసగె.
అతి కుశాగ్రబుద్ధి యౌ పరాశరునకు
కావ్య మయ్యె నపుడె కంఠగతము.

కావ్యశోభకొరకు కావింప దగుమార్పు
లేవి తోచకున్న వింక నాకు.
పరిణతాత్మ యైన పద్మావతీదేవి
భావ మేమొ విశదపరప వలయు.

పద్మావతి

రస సదన మైన కృతి శరీరమ్మునందు
కానబడుచున్న యది కళంకత్రియమ్ము
ప్రాణనాయక. మన్నించి పాదదాసి
విన్నపము, దాని దొలగించివేయ వలయు.

జయదేవుడు

నా తలంపునందు నాలుగు దోషముల్:
పదమునందు, వాక్య బంధమందు
అర్థమందు, రసమునందును; వీనిలో
తుదిది యొకటె ప్రబలదోష మబల !

అందుగూడ నెవి రసాది ప్రతీతి ప్ర
కర్షములకు బంధ కారకములొ,
సహజముగనె యెవి రసప్రతీతి విలంబ
కారకములొ వాని గడపవలయు.

దోష మున్న దాని దొలగించి వేయుటే
కవికి సముచితంబు, కావ్యమందు
తెలుపగదవె సకల లలిత కళాభిజ్ఞ,
తోచినట్టి ప్రబల దోషములను.

పద్మావతి

కెరలి పద్మావతీ చరణ చారణ చక్రి
వర్తి యం చాడనే వైచినారు
స్థానాంతరమ్మున జయతి పద్మావతీ
రమణ యం చేమేమొ వ్రాసినారు

వేరొకతావున విహిత పద్మావతీ
సుఖసమాజే యంచు జొనిపినారు
ఇమ్మాడ్కి నాపేరు ముమ్మారు గీతగో
వింద బద్ధమ్ము కావించినారు.

కేవలమ్ము రహస్యంపు గ్రీడలందె
పేర్కొనం దగు నిజభార్యపేరు మీరు
స్వీయకావ్య శరీరాన చేర్చుకతన
గ్రంథమునకు కలంకమ్ము కలుగలేదె?

జయదేవుడు

తనివి తీఱనే సుధామధురమ్ము నీ
నామధేయ చింతనమ్ము వలన
పద్మ, కావ్యమందు బద్ధంబు చేయుట
వలన దాని కొదవె వైభవంబు.

సకలలోకపూజ్య జగదంబ పేరె సి
పేరు పద్మ, దాని పేరుకొన్న
రసన మీద రజము రాలిపోవుటె కాక
ఆర్ద్ర మయి పవిత్ర మగును గాదె!

కవులు కృతులయందు కాంతాభిధానంబు
సంస్మరించుచుంట సరసమె కద:
ఉన్నవారు కొంద రుత్సాహవంతులు
పెట్టినారు భార్యపేరె కృతికి.

పద్మావతి

నిండుసభలోన నేడు నానృత్య విషయ
మవధరించిన పెద్ద లే మందిరో కద!
కవుల దృష్టాంతముల్ పెక్కు కలవు నాథ,
కాని బాధించుచున్నది గాఢలజ్జ!

జయదేవుడు

విన్నయపుడు దాన వ్రీడాకరం బైన
దేమి యుండు వార లేవగింప?
నేర్పు కలదు నీకు నృత్యాదికళలలో
నవి గ్రహించి మిగుల నభినుతింతురు.

పద్మావతి

మీకు నిజభార్యపై ప్రీతి మేదురముగ
నుంతుగాక, మనస్సులో నుంచికొనుట
సముచితం బగు. ఈరీతి జనము మ్రోల
ప్రకటనము చేయ పాడియే ప్రాణనాథ!

జయదేవుడు

అవిదితంబె నీకు కవులు నిరంకుశుల్,
స్వేచ్ఛలోనె వారి జీవనంబు!
ఒరుల కెట్లు సాధ్య మున్మత్త మాతంగ
గమన మాప వారికి వితయుందు?

పద్మావతి

చాటువాక్కులచే వివశత్వ మొదవు.
అయిన నా తుదివిన్నపం బాలకించి
తెలియనీయక పద్మావతీ సమాఖ్య
జగమునకు, నన్ను రక్షింప దగును నాథ!

జయదేవుడు

చెప్పలేను నేను సిగ్గిల దగుమాట
నామ ముగ్గడించినాను కాని.

నీవు కళలలోన నిష్ణాత వనుకీర్తి
శాశ్వతముగ నిలుచు జగమునందు.

ఓర్మి నీవు నాకు నుత్సాహ మీకున్న
కావ్య మెట్లు చేయ గలుగువాడ?
పద్మ, పద్మ, నాకు ప్రాణేశ్వరివి, మూర్తి
దాల్చి నట్టి యిష్ట దైవతమవు:

పరాశరుడు

(త్వరితముగా ప్రవేశించి)

జాగు చేసెద వేల జయదేవ, యింక?
నీకోస మెల్లరు నిర్నిమేషముగ
ఉత్కంఠతో వేచియున్నవా రదిగొ
పట్టభంగశ్రేణి పార్శ్వమ్మునందు.

కవివత్సలుండు లక్ష్మణసేన నృపతి
పంపె నాదరముతో భద్రిగజమ్ము,
జాగు చేయక రమ్ము, స్తంబేరమమ్ము
నిలిచి యున్నది ద్వారనికటమ్మునందు.

నీహస్తగత మైన నీలకాశేయ
బద్ధ మనోజ్ఞ ప్రబంధమ్ము సఖుడ,
రాధికాదృఢపరీరంభమం దున్న
గోవిందుపోలిక గోచరించినది.

పద్మావతి

అదిగో కల్యాణశంసి ఘంటారవమ్ము;
బయలుదేరును నృపసభాభవనమునకు
వరదు డైనట్టి రాధికా వల్లభుకృప.
విజయ మగుగాక గీతగోవిందకృతికి;

ద్వితీయ రంగము

లక్ష్మణసేన మహారాజసభ

మహారాజు

భూసుర పుంగవు, లేత
ద్వాసరమున కావ్యగోష్ఠి తత్పరు లగు మీ
యాసంపూర్తి శ్రవణము
మాసుకృతఫలంబు గాక మరియొం డగునే!

మీరో సమస్తవిద్యా
పారంగతు, లఖిలకావ్య భవ్యసమీక్షా
ధీరులు, సంగీతకళా
పారీణులు, పూత దేవభాషాకవులున్.

కావున మా కెరిగింపం
గావలె విపులముగ కావ్యగానంబులు మీ
కేవిధముగ రుచియించెనో;
కోవిదసమ్మతి యథార్థగుణకమ్ము గదా!

మహేశ్వర భట్టు

చిత్తము మహాప్రభూ, మీ విశేష శేము
షీ ధురంధరులు, రసజ్ఞశేఖరులును,
అట్టి మీసన్నిధానమునందు మేము
వ్యాఖ్య చేయుట కేవల మాజ్ఞవలన.

మేము వినలే దితఃపూర్వ మీమనోజ్ఞ
గీతగోవింద సంగీత రీతు లెపుడు,
తనివి తీరగ గానామృతమ్ము గ్రోల
జ్వరము వాసె పుటాయిత శ్రవణములకు!

కానవచ్చుచు నున్నవి గానకళను
శీఘ్రకాలములో మార్పుచిన్నె లెన్నొ.
అయిన, జయదేవ కవిశేఖరాష్టపదుల
పాట కెపుడు జగత్తులో లోటు రాదు!

వామదేవ దీక్షితులు

మాళవ. వసంత, దేశవరాళి, గుణక
రీ, గుణక్రియలును. ఘూర్జరీ విభాస
భైరవులును, రామక్రియ పాడినాడు
రక్తకంఠముతో కవిరాజు నేడు.

మ్రోగుచున్నది ఘూర్జరీరాగ మింక
మాళ్రీవోయుగళంబున మధురకళల.
కవివరేణ్యుని యద్భుత గానకలన
కావ్యబంధము మధురిమోద్గార మయ్యె!

పద్మావతీ....

నీలకంఠ మఖి

ప్రులు ప్రాయికముగ గాయకుల్, జయదేవ
కవివరుం డఖండ గాయకుండు.
నేటిగానమునకు నిజముగా గంధర్వు
లైన వివశు లగుట యబ్బురంబె?

కావ్యవిషయ మింక గాదేశ! అన్యథా
యాకవిప్రకాండు డెంచకున్న
విషయములను కొన్ని విద్వద్వినోదార్థ
మరుగ దలతు నాజ్ఞ యయ్యెనేని.

మహా రాజు

సమనసుల భాషణంబుల
కమర్త్య కవి కేల కలుగు? అగుటన్ సంకో
చము వీడి కావ్య మియ్యెడ
విమర్శ చేయంగ దగును విబుధప్రవరా!

నీలకంఠ మఖి

ఎందు జేర్పవచ్చు నీనవ్యకావ్యంబు?
కాదు నిండురూపకమ్ము గాని,

శ్రవ్య - వ్య మైన సంపూర్ణముగ గాదు,
గేయకృతియు గాదు కేవలముగ.

ఉమా· పతి

ఏల చేరవలయు నేశ్రేణిలోనైన?
సూక్ష్మదృష్టితోడ జూచునెడల
ప్రతికవీంద్రురచన ప్రత్యేకమై యుండు.
కూడు నన్నిగతులు కొన్నియెడల.

ఏగుణంబు మిగుల హెచ్చుగా గాన్పించు
చుండు దానివలన నొందవు నాఖ్య
యెట్టికృతికినైన; ఈమహాకావ్యంబు
నందు గేయగుణము తుందిలంబు.

నీలకంఠ మఖి

వినుతి కెక్కినారు వెనుకటి కవివరుల్
వేలకొలది పద్యవితతితోడ
సర్గబంధములను సంఘటించి యుదాత్త
వస్తు కథన గౌరవంబు మీర.

ఇందు గేయసంఖ్య యిరువదినాలుగు,
పదియు కొదువ నూరుపద్యములవి.
ఇట్టి గ్రంథమునకు నేవిధంబుగ మహా
కావ్యసంజ్ఞ నీయగలము చెపుడి!

శరణ మిశ్రుడు

గ్రంథబాహుళ్యమే మహాకావ్యమునకు
కావ్య లక్షణ, మమరుక కవివతంసు
పద్య మొక్కొకటి నూరుప్రబంధములకు
సాటి యని విశ్రుతము కాదె సరససూక్తి?

వామదేవ దీక్షితులు

శ్రీమదాచార్య దండి శాసించినాడు
సర్గబంధమునందు అష్టాదశ మిత
వర్ణన విధానములు చూపవలయు ననుచు:
కలవె యన్ని యేతద్గీతి కావ్యమందు?

శరణ మిశ్రుడు

సంఖ్య కష్టాదశమ్ముగా సంతరింప
గ్రంథమున వర్ణనలు మహాకావ్య మగునె?

వామదేవ దీక్షితులు

వృత్తములు గేయములకన్న నుత్తమమ్ము
లనెడి ఛందోవిదాళయ మఖిలవిబుధ
సమ్మతం, బింద గీతికాసరణి యుంటు
కతన న్యూనత కలుగదె కావ్యమునకు?

ధోయీ కవి

శ్రవణసౌఖ్యమె లక్ష్యము ఛందమునకు;
చదువవచ్చును పద్యాలసరణి వీని
పద్యమునకైన గీతికా పదముకైన
రాగతాళాలవరుసను రక్తి మెండు.

వామదేవ దీక్షితులు

ఒకట శార్దూల విక్రీడి తోకి తోడ
అవల నొకదాన పుష్పితాగ్రాహ్వయమున
పృథ్వి యని యింక నొక్కచో పేరు చొనిపె
వృత్తములయందు; అర్థాన వెలితి రాదె?

ఉమా పతి

ప్రకరణార్థమునకు ఛంగంబు గూర్చి త
త్పదములే ప్రధానతను వహింప

అనుట తగును కోష మా: చమత్కారంబె
ప్రతిఫలించె మూడు పద్యములను.

వామదేవ దీక్షితుడు

అతిమధుర మైనశబ్దవిన్యాస కలన
పారెసారె కలంకార చతురిమమున
పదశరీరముపై విల్వ భావగరిమ
గనుగొనగ నీదు బుద్ధి నీకావ్యరచన.

ధోయీ కవి

మాటలను రీతులందును మధురిమంబు
ద్యోతితం బైన, శోభకే హేతు వగును.
అధమ మగు శబ్దచిత్రమే యైనకావ్య
మిందు నీషదలంకృతియే యెసంగు.

మహేశ్వర భట్టు

వివిధవిధముల గీతగోవిందమందు
కడు విశృంఖలరీతి నికపివరుండు
రతిని వర్ణించుకతమున రక్తి హెచ్చ
చే వశవపాతవమ్ముల దేహముపయి?

గోవర్ధనాచార్యులు

ఇందుల కవి రాధా గో
విందులలీలలను భక్తివివశుండై యా
నందంబున మకరంద
స్యందివచోగుంఫనముల నభివర్ణించెన్.

జనియింపవచ్చు నొకచో
మనుష్యరతివర్ణనమున మదిని వికారం,
బనఘమతి దివ్యచరితము
వినంగ నేలాగు కల్గు వికృతి మహాత్మా!

రసికవరివరుల కెల్లన్
రసాపకర్షకము కాదు రతివర్ణన; మీ
యశదృశకృతి దాత్పర్యం
బెసంగు జీవేశ్వరైక్యమే తలపోయన్.

ఎరుక గలవార లందురు
శరీర మాద్యమ్ము ధర్మసాధన మని: త
ద్వరవాక్యంబును మెచ్చవి
విరాగులకు దేహ మన్న వినుగు కవీశా!

మీరు వినోదార్థముగా
జేరిన దోషములె కాక యితరము లెన్నో

ఆరోపింపగ జాలదు
దూరక, నిజదృష్టిదోష మున్న జనంబుల్.

మహేశ్వర భట్టు

భక్తులకు రసికవరులకు పండితులకు
కవిజనంబుల కిది మహాకావ్య మగును.

మహారాజు

మణిహారమును పుష్పమాలికం జుట్టి
గ్రంథరాజము భద్రగజముపై నుంచి
వివిధ వాద్యములదో వీథులవెంట
వైభవమ్ముగ నుత్సవము చేయవలయు.

శిల్పిచే జెక్కించి శ్రీ జయదేవ
కవిరాజ నామమ్ము గారుత్మకాశ్మ
ఫలక భాగమున భర్మాక్షరముల,
జాలమార్గముకడ సంధింపవలయు.

కవిరాజు భార్యకు గౌరవార్థముగ
అర్పించినార మీ యాభరణాలు.
ఒసగినారము తటి న్యుద్యానవాటి
కెందుబిల్వం బను పేరిట కవికి.

ద్వితీయ రంగము

తగు బిరుదంబుగా తన భాషితంబె
మన కవీంద్రునకు: పద్మావతీచరణ
చక్రవర్తిగ సభాస్తారు లెల్లరును
అంగీకరింత్రు గా కైక కంఠ్యముగ।

(సభ్యుల హర్ష ధ్వనులు)

మహేశ్వర భట్టు

దేవ, మీ కవుల్ విక్రమాదిత్య భోజ
ధరణి పాస్థానకవులకు తగ్గిపోరు.

మహారాజు

వాచః పల్లవ త్యమాపతిధర,
స్పందర్భ శుద్ధిం గిరాం
జానీతే జయదేవ ఏవ, శరణః
శ్లాఘ్యో దురూహాద్రుతే:

శృంగారోత్తర సత్ప్రమేయ రచనై
రాచార్య గోవర్దన
స్పర్ధీ కోపి న విశ్రుతః, శ్రుతిధరో
ధోయీ కవిక్ష్మాపతిః.

వామదేవ దీక్షితులు

యది హరిస్మరణే సరసం మనో
నవకథాసు విలాస కుతూహలమ్
సరస కోమల కాంతపదావలీం
శృణు తదా జయదేవ సరస్వతీమ్.

నీలకంఠ మఖి

యద్గాంధర్వ కలాసు కౌశల మను
ధ్యానం చ య ద్వైష్ణవం
యచ్ఛృంగార వివేక త త్త్వరచనా
కావ్యేషు లీలాయితమ్
త త్సర్వం జయదేవ పండితకవేః
కృష్ణైకతానాత్మనః
సానందాః పరిశోధయన్తు సుధియః
శ్రీ గీత గోవిన్దతః ।

గోవర్ధనాచార్యులు

శ్రీ భోజదేవ ప్రభవస్య, రామా
దేవీ సుత శ్రీజయదేవకస్య
పరాశరాది ప్రియవర్గకంఠే
శ్రీగీతగోవింద కవిత్వ మస్తు ।

తృతీయ రంగము

జయదేవుని భవనాట్టాలికపై
పద్మావతి నిలిచియుండును.

(రాజమార్గమునుండి కోలహాలము)

జయము జయమ్ము శ్రీజయదేవ కవికి!
విజయమ్ము గీతగోవిందకారునకు!
జయము పద్మావతీ చరణనీరేజ
చారణ మృదుకలా సార్వభౌమునకు!

జయ గౌడనృపసభా జలజాతహేళి!
జయ గాయతోత్తంస, జయము జయమ్ము!
జయము భక్తాగ్రణి జయము జయమ్ము!
జయము పరాశరసఖ. విజయమ్ము!

విజయమ్ము రాధికావిభునకు. జయము!
విజయమ్ము విజయమ్ము విష్ణుభక్తులకు!
సత్కవిత్వమునకు జయము. జయమ్ము!
జయము జయమ్ము శ్రీజయదేవ కవికి!

పరాశరుడు

(పేటికతో పద్మావతిని సమీపించి)

మన కిది చెల్లెలా, మహితవాసరము!
జయదేవు డీనాడు చంద్రుని బోలి
షోడశకళలతో శోభిల్లినాడు
గౌడాధిపతిసభా గగనాంగణమున!

పద్మావతి

నీవు కవియును బయలు వెడలిన
నిముస మాదిగ నడచిపోయిన
ఘటన లన్నియు దెలుపు మన్నా,
కర్ణపేయముగన్.

పరాశరుడు

(పేటికను వాతాయనమున నుంచి)

వ్రజలు బారులు దీర్చి పార్శ్వంబులందు
జయజయధ్వానముల్ సల్పుచుండంగ
భక్తి నంజలి ఘటింపగ రాజపురుషు
లెక్కివా ముభయుల మిభరాజుమీద.

మాటిమాటికి రాజమార్గంబునందు
కల్యాణశకునముల్ కాన్పించుచుండ
గజరాజు సత్వరగమనమ్ముతోడ
కొల్వుకూటమునకు గొంపోయె మమ్ము.

కవివరుల్ పండితుల్ గాయకోత్తములు
ఉన్నత రాజకీయోద్యోగిజనులు
పౌరాగ్రణుల్ రెండుపార్శ్వంబులందు
కూర్చుండి యుండిరి కొల్వుకూటమున.

ఇంతలోన నృపాలు డెదురుగా వచ్చి
జయదేవు మృదుపరిష్వంగంబు చేసి
కనుగొని నను శిరఃకంపంబుతోడ
వెడలె లోనికి మేము వెనువెంట జనగ.

జయ మహాగౌడ లక్ష్మణసేన భూప!
యనుచు సభాసదు లైకకంఠ్యముగ
బల్కుచు లేచిరి: ప్రభుసమీపమున
కూర్చుంటి మాయన కోరికమీద.

ఆచార్య గోవర్ధనార్యుండు పిదప
తనకు నాగంతుక దాక్షిణాత్యులకు
పరిచితి చేయ సంభావించినాడు
కోవిదులను కవి కుశలమ్ము లడిగి.

ఆవల లక్ష్మణసేను డానతి యిచ్చె:
"ఆర్యులారా, ఇంక నవధరింపుండు
జయదేవ కవిరాజు స్వప్రబంధంబు
కర్ణపేయమ్ముగా గానము చేయు."

ఉద్యానవనసీమనుండి యవ్వేళ
పరిమళశీతల పవమానవీచి
కావళి మృదువుగా నలముచుండంగ
సభ్యులవదనముల్ సంఫుల్ల మయ్యె.

ఆవల గ్రంథము దీసి యధిపతి గాంచి
జయదేవకవి సభాసారుల జూచి
అంజలి ఘటియించి యల్లన అనియె:
వినిపింతు గీతగోవింద కావ్యంబు.

అంతట వాగ్దేవతాదిరం బగుచు
పద్మావతీత్యాది పంక్తి కలట్టి
పద్యంబు నతిలోకభావపూర్ణముగ
పాడినా దమ్మ, నీప్రాణవల్లభుడు!

ప ద్మా వ తి

అయ్యొ, వే గ్గగుచున్న దయ్యెడ
ఆమహావిబుధాగ్రగణ్యుల

కాని, లక్ష్మణసేన నరపతి
కాని యే మనిరో:

పరాశరుడు

సరసుండు లక్ష్మణ సార్వభౌముండు
ప్రార్థించె తత్పునః పఠనమ్ము కొరకు.
దిశ లెల్ల విజసే త్రిదీధితుల్ పర్వ,
పాడెను కవి లతల్ పల్లవింపంగ:

అంతలోపల ప్రతీహారి యేతెంచి
జయము మహాప్రభూ, జయ మని పలికి
శిల్పశోభిత మైనచిరుతపేటికను
ధరణినాధుని సన్నిధానమం దుంచి—

పద్య మాకర్ణించి పట్టపుదేవి
పారితోషికముగా పంపి యున్నారు
అని విజ్ఞప్తిమింపగా, నవనీశ్వరుండు
తత్పేటికాంతర్గతంబై వెలుంగు

నూతనమణిమయ నూపురద్వయము
చేసి కవీంద్రుని దెస విలోకించి
మందహాసమ్ముతో మరల నం దుంచ,
మేలు మే లని బుధుల్ మెచ్చుకొన్నారు.

ప ద్మా వ తి

రసనిధానం బైనకావ్యము
రచన చేసిన కవికె గాని
భార్య కేటి కొసంగవలయును
పారితోషికమున్!

ప రా శ రు డు

భార్య కొసంగుచో పారితోషికము
భర్తనుగూడ సంభావించినట్లె.
బహుమానముల నెల్ల పరికించునెడల
నిజముగా నీనాడు నీకె జయమ్ము!

(పేటికనుండి పత్రిక దీసి)

“గానము చేయుచో కవివల్లభుండు
పద్మావతీదేవి పాదయుగ్మమున
అలరు గావుత నాట్య మాడెడువేళ
మధురశింజితముతో మణినూపురములు.”

ప్రిభువరేణ్యావి పార్శ్వభాగమం దున్న
కక్ష్యలో గూర్చుండి కావ్యంబు వినుచు

తృతీయ రంగము

రసపిపాసాయత్తరాజ్ఞి యుద్రిక్త
హృదయమ్ముతో జేసె నిచతుష్పాది.

ప ద్మా వ తి

తెలియు దేవి రసజ్ఞురా లని
దేవభాషాభిజ్ఞురా లని
నేడు విశదం బయ్యె కవితా
నిపుణురా లనియున్.

ప రా శ రు డు

వీక్షించినా వమ్మ, వెల లేనిరత్న
తాటంకయుగళి పద్మావతీరమణ
జయదేవకవి యనుసందర్భమందు
పంపె రాజకుమారి పారితోషికము.

ఈకంకణమ్ములు నీకాంచిదామ
మీమణిహారమ్ము నీబాహుపురులు
విభు డొసంగెను నీకు విహితపద్మావ
తీ ముఖేత్యాది ప్రదేశగానమున.

పద్మావతి

ఏటి కిన్నా. బ్రాహ్మణాంగన
క్రియమూల్యానేకభూషలు:
అర్పమా జగదంబ పద్మకు
అర్పణము సేయన్.

పరాశరుడు

ఓ విభాన్య వా వీకు గౌరవంబునను
బహుమాన మొసగిన ప్రభుకుటుంబమ్ము
నిల్పుకొన్నది గాని నిజగౌరవంబు-
ఆభరణమ్ము లే రర్థించినారు?

ఆపగాతీరాన నతిదూరమున
రమణీయ మైనయారామమ్ము కలదు,
అందలికాసార మలరారుచుండె
అబ్జాతములతోడ అంచలతోడ.

మాధవీమంటప మధ్యభాగముల
లాస్యముల్ సేయ కలాపముల్ విప్పి
కేంకారములతోడ కేకిసంఘంబు

సహకారభూమీజశాఖలలోన
పాడును కోకిలల్ పంచమశ్రుతిని.
శుకగణతీక్ష్ణచంచూ వినిర్దళిత
ఫలరసంబులు నేల బ్రవహించుచుండు.

మకరందరసపానమత్త ద్విరేఫ
ఝుంకారముఖరితశాద్వలస్థలుల
హరిణముల్ లీలావిహారముల్ చేయు.

వీనుల విందుగా వేణుకుంజముల
మురళీరవము ముహుర్ముహు రుల్లసిల్లు.
కనులపండువు చేయు క్రముకమార్గములు.
వకుళావనీజముల్ వాసించుచుండు.
తాపమ్ము పున్నాగతరువులు పాపు.

ప్రభువతండును కావ్యపఠనాంతమందు
కాన్కగా నొసగెను కవిచంద్రమునకు
అతిమనోహర మైనయారామవాటి
బిందుబిల్వం బనుప్రియనామ ముంచి

కావ్యప్రతిని నమస్కారపూర్వకము
గా స్వీకరించుచు కనుల కద్దుకొని
ఉత్తమాంగంబుపై నొక్కింత నిలిపి
అనతి యిచ్చె ముఖ్యామాత్యు జూచి:

"మణిహారమును పుష్పమాలికం బట్టి
గ్రంథరాజము భద్రగజముపై నుంచి
వివిధవాద్యములతో వీధులవెంట
వైభవమ్మున నుత్సవము చేయవలయు.

"శిల్పిచే చెక్కించి శ్రీజయదేవ
కవిరాజనామమ్ము గాపత్త్రతాక్త్ర
ఫలకభాగమ్మున ధర్మాక్షరముల
రాజమార్గముకడ సంథింపవలయు"

కవితాప్రియుండును కవివిధేయుడును
కవివత్సలుండు లక్ష్మణసేననృపతి
నామము జయదేవనామమ్ముతోడ
ఆచంద్రతారార్కమలరునుగాక!

అన్నివిశేషము లవల చెప్పెదను,
పొద్దు పోయిన, దింక పోయెద నమ్మ!
ద్వారదేశమున పెద్దల వీడుకొల్పి
చనుదెంచు లోనికి జయదేవు డదిగో.

(నిష్క్రమించును)

జయ దేవుడు

(ప్రవేశించి అనునయముతో)

కలుగలే దాయె నా కవకాశ మింత
దనుక ప్రియతమ, నీసన్నిధానమునకు
మరలి వచ్చుటకై క్షమామండలేందు?
నతిథినై యుంథుకతన బ్రాహ్మణులతోడ.

అంది యుండును నీకు నే నంపినట్టి
వార్త; లవకాశమున నిటు వత్తు నన్ను
కూర్మి మీర సారస్వతగోష్ఠిలోన
నేఁ నన్ను విద్వత్కవుల్ వీడరైరి.

భోజనానంతరమ్ము సంపూర్ణచంద్రి
కా మనోహరకాంతిలో గజముమీద
గ్రంథమును నిల్పి నగరమార్గములవెంట
నుత్సవము చేయ బంపె నృపోత్తముండు.

నను గజారోహణము ధరానాయకుండు
చేయు మని కోర, పండితశ్రేణితోడ
నగరవీధులవెంబడి నడతు నంటి:
ఎట్టకేలకు గాదేశ డియ్యకొనియె.

పద్మావతీ....

ద్వారదేశమువరకు మత్సవముతోడ
వెంట నడచెంచుపెద్దల వీడుకొలిపి
ప్రవేశించితి లోనికి నెపుడు నన్ను
చూడగల్గుదు ననుమహోత్సుకతతోడ।

పద్మావతి

వత్తు రని నే వేచియుండగ
వార్త లందెను సత్వరమ్ముగ,
ఉత్సవమ్మును జాలిమార్గము
నుండి కనుగొంటిన్.

లేదు చందనపేటియందును,
లేదు మీహస్తమ్మునందును,
ఉత్సవమ్మున విస్మరించితి
నాకై కావ్యంబున్?

జయదేవుడు

ఆదిపువ కొసంగితిని పతనాంతమందు;
కంఠగత మైనపిదప నాగ్రంధ ముంచు
నవవివతి హేమపేటికాభ్యంతరమున
సుందరాత్మీయ దేవతా మందిరాన.

పద్మావతి

నేఁడు గానం బవిరతంబులో
నిండుసభలో జేయుచుండగ
కంఠమున స్వరభంగ మేమియు
కలుగ లేదు గదా?

జయదేవుడు

కంఠమున క్లాంతి యేమియు కలుగ లేదు:
ఒక్క యామము మాత్రమే యుదయవేళ
సార్ధయామముపైన సాయాహ్నమందు
పాడితిని. పొందె కావ్యము పరిసమాప్తి.

పగలు సౌమ్యము మందాతపమ్ము వలన
చలువరా కట్టడము సభా సౌధరాజ
ముపవనము పుష్పగుచ్ఛ నేత్రోత్సవమ్ము
ప్రసవసార వాసితము తద్భువనసీమ.

శ్రద్ధధానులు కూడిన సభ్యులెల్ల
గానవిద్యా విశారదుల్ కలరు మెండు
సంస్కృతాభిజ్ఞు లున్నారు చాలమంది
కలరు కవిపుంగవులు నలంకారవిదులు.

రాగములకు విపంచి పరాశరుండు
మేళవింప ఉమాపతి మిశ్రి సుకవి
తాళములు వేయగా, ప్రమోదంబుతోడ
పండితోత్తము లాలింప, పాడినాను.

ఆంధ్ర విబుధులు సకలవిద్యా ప్రవీణు
లరిది మేధావులు పద్మ, అపల వారి
కావ్యమీమాంస వివరింతు: గానమునకు
పరవశత చెంది మెచ్చిరి బహువిధాల.

అప్పుడవు గొల్చె నాకు సేనాధిపతియె
ఆలకించుచు సంగీత మంతతడవు:
చామరగ్రాహి వివశహస్తములనుండి
జారెజారెకు వీవనల్ జారుచుండ.

స్త్రీజనోచిత మగు లజ్జ చెందినావు
కాని, నీ మంజులాభిర కావ్యమందు
కర్ణగోచర మైన యాఘట్టములనె
పరసరాజ కుటుంబంబు సత్కరించె.

రాజ్ఞి యొసగెను మణినూపుర ద్వయంబు
రత్నతాటంకము లొసంగె రాజపుత్రి
ఒసగినాడు నృపుండు కేయూరయుగళి
కాంచిదామమ్ము హారమ్ము కంకణములు

ఆపగా తీర మంజులోద్యాన వాటి
నధిపు డొసగెను బిందుబిల్వాహ్వయమున.
అందు శ్రీ రాధికా వల్లభాలయమ్ము
శీఘ్రకాలమునం బ్రతిష్ఠంతు పద్మ!

పద్మావతి

అభిజనం బగు బిందుబిల్వము
నందు నిర్మించితిరి పద్మకు
అచటి జనములు హర్ష మొందగ
ఆలయము మున్నే.
ప్రభు సమర్పిత బిందుబిల్వో
పవన వాటికయందు రాధా
వల్లభాలయ వినిర్మాణము
వైశమే యవుతన్!
ప్రత్యహమ్మును బిందుబిల్వము
పావనం బగుగాక నాధా,
పరమ భాగవతాగ్ర గణ్యుల
పాద సంస్పర్శన్!

జయదేవుడు

గాయకుల్ హరివంశ, భాగవత, విష్ణు
బ్రహ్మవైవర్తముల్, గర్గభాగవతము

గీతగోవింద కావ్యంబు ప్రీతితోడ
పాడుచుందురు మందిర ప్రాంగణమున.

గౌడవాసుల మైత్రి ముత్కళములోని
బిందుబిల్వము విడిచి - ఆ పేరె కృపను
ఉపవనికి లక్ష్మణప్రభు వుంచె మనల
వళిజన వియోగ ఖిన్నత యలమకుండ.

పద్యపాదంబె లక్ష్మణ ప్రభువరుండు
నాకు బిరుదంబుగా నుంచినాడు నేడు;
త్రిభువనమ్ముల పద్మావతీ, త్వదీయ
చరణ చారణు డనియే ప్రశస్తి యింక!

పద్మావతి

(మందహాసము చేసి)

శ్రవణమునకే నిశితవేధ
శ్రమము నుద్వహాన క్లమంబును
భూషణం బగు కుండలంబు క
పోల పాళికకే!

జయదేవుడు

నీవు చెప్పినవాక్కులు నిక్కువములె;
రత్నభూషణ ధారణ శ్రమము నీకు

నాకుమాత్రిము లోచనానందదాయి:
ప్రియతమా! భూష లొకసారి పెట్టుకొమ్మ!

పద్మావతి

ఏటి కాభరణములు నాథా!
ఇంట వెలసిన వంశదేవత
త్రిజగతీ జనయిత్రి పద్మా
దేవి కర్పింతున్!

జయదేవుడు

అర్పణము చేసినాను సర్వాంగభూష
ణాళి పూర్వ మా వమ్మకు నధికభక్తి.
మండనము చేయగావలె నిందురక్తి
నన్నిభూషలు నీపద్మ కళినవముగ.

నీ వలంకారముల్ దాల్చి దేవిమ్రోల
భక్తితో నాట్యమాడెడి పట్టులందు
నేను గానము చేయుచో, నిందుకృపను
ప్రేయసీ. చూచు దేవి సుప్రీత యగుచు.

పద్మావతి

అంతకన్నను వాంఛితం బెది!
అటులె యగుచో వల్లభా, మీ
శిల్పిహస్తముతో నలంకృతి
చేయ బ్రార్థింతున్.

జయదేవుడు

(పేటికలో పత్రిక తీసి పఠించి)

మధురగీతిక లిఖియించు మహిషికోర్కి
పద్మ, మన కిర్వురకును సంభావ్య మగుట
పాదయుగళికి నంతు ప్రేపప్రథమమందు
రమ్య శింజాన మణినూపుర ద్వయంబు.

పద్మావతి

చాలు నాథా, చాలు నే నప
చార మింకను జేయ జాలను!
తొలుత వేడుట మి మ్మలంకృతి
దోషమే యయ్యెన్!

జయదేవుడు

వల్లభుని యెడనే కదా వాంఛితంబు ?
చరణ సంస్పర్శవలన దోషమ్ము లేదు.
ఆననాబ్జకరాబ్జ పాదాబ్జములకు
తారతమ్యము లేదు నాతలపునందు.

ప్రథమమా నాకు నీపద గ్రహణ సుఖము ?
పెద్దవారల యానతి బెండ్లినాడె
ప్రేమదమున నీపదాబ్జము పట్టినాను :
ఎరుక యున్నదె యీవల నెన్నిసార్లొ ?

మందమందాక్ష మత్యంత మంజులంబె-
పద్మ, ఒకదాని కబ్బురపాటు కలుగు-
మమ శిరసి మండన మ్మని మధురఫణితి
దేహి పదపల్లవ మ్మని దేవుచేత
అష్టపదిలోన రాధిక ననునయింప
జేసితివి కాదె, యిపుడు విషేద మేల ?

ప్రణయినీ. ఉంతు నీపద పల్లవముల
కమ్రమణి నూపురమ్ము. లోంకార మిమ్మ !

పద్మావతి

కావ్యలోకమునందు, రాధా
కాంతచే ననిపించు పల్కుల
ఈ ప్రపంచమునందు నాథా,
యెట్లు వర్ణించున్?

జయదేవుడు

తెలిసినది కృష్ణుడనవచ్చు దేవుడగుట,
నేనొ ప్రియతమ, అనరాదు, మానవుండ.

పద్మావతి

ప్రత్యవాయం బొదవె నయ్యో
ప్రాణనాథా, ప్రమాదంబున
పాదదాసికి మీరు సాక్షా
త్పరమదైవతమే!

అవధరింపుడు విన్నపము పా
దానికేకాంతం బలంకృతి
వలదు చేయగ దేవతకువలె,
వల్లభా.....వినరో!

జయదేవుడు

నిన్ను ప్రాణేశ్వరీ నేను నిఖిలదేవ
తా స్వరూపిణిగా నెంతు తలపులోన
సత్యముగ: ఈయసారసంసారయాత్ర
భార్య యనుభాషణము విడంబనము సుమ్మి!

లలితమణిమయ భూషణాలంకృత మయి
పావకీనతనూలత తనరు మిగుల
పల్లవిత మైనవాసంతవల్లివోలె
శాణితం బైనపుష్పేషుశరమువోలె!

చంద్రికాప్లావిత ప్రదేశమ్ము నందు
చేయు మొక్కింత నృత్యమ్ము చిత్త మలర.

పద్మావతి

(నృత్యము చేయుచు)

హరి చరణ శరణజయ దేవ కవి భారతీ
వసతు హృది యువతి రివ కోమల కలావతీ.

శ్రీ మద్రాభా వల్లభో విజయతే!

సమాప్తము

సాహితీ సమితి